06ATP27_06ATP27.qxd 27-03-2023 PM 11:13 Page 1



## ఎంపీడీఓపై మండిపడ్డ ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి అనుచరులు

**-ఎమ్మెల్సీ బదులు మాజీ ఎమ్మెల్యే వేదికపైకి రావాలని ఆహ్వానించడంపై ధ్వజం -ఎమ్మెల్సీ రాకను చూసి ఉద్దేశపూర్వకంగానే ఇలా చేశావంటూ తీవ్ర ఆగ్రహం**


ఎంపీడీఓను చుట్టుముట్టి ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి అనుచరులు

**ఉరవకొండ, మార్చి 27 ప్రభాతవార్త :** ఉరవకొండ ఇంచార్జ్ ఎంపీడీఓ చంద్రమౌళిపై ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి అనుచరులు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ప్రోటోకాల్ పాటించకుండా ఎమ్మెల్సీ పట్ల ఉద్దేశపూర్వకంగానే అవమానకరంగా వ్యవహరిస్తున్నావంటూ ధ్వజమెత్తారు. పట్టణంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద సోమవారం వైఎస్సార్ ఆసారా వారోత్సవాల కార్యక్రమం జరుగగా తొలుత వేదిక వద్దకు ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి చేరుకున్నారు. అప్పటికే వేదికపైన మహిళను ఉద్దేశించి మాట్లాడుతున్న ఎంపీడీఓ చంద్రమౌళి ఎమ్మెల్సీకు బదులు ఆ సమయంలో అక్కడలేని మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంచార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డి వేదికపైకి రావాలని స్వాగతం పలుకడంతో ఎమ్మెల్సీ అనుచరులు ఎంపీడీఓపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ వస్తుండటాన్ని గమనించి కూడా ప్రోటోకాల్ పాటించకుండా అక్కడ లేని మాజీ ఎమ్మెల్యేను వేదికపైకి రావాలని ముందు పిలువడంలో నీ ఆంతర్యమేమిటని ఎమ్మెల్సీను అవమానించాలనే ఇలా చేస్తున్నావా నీకు కళ్లు కనబడటంలేదా అంటూ ఆయన్ను చుట్టుముట్టి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ పట్ల నీ వైఖరి అభ్యంతరకరంగా ఉందని ఇది ఇలాగే కొనసాగితే తగిన బుద్ది చెబుతామంటూ ఎంపీడీఓపైకి పలువురు దూసుకెళ్లారు. ప్రభుత్వ కార్యక్రమంలో ఎలా నడుచుకోవాలో కూడా నీకు తెలియడంలేదని వాపోయారు. ఇంతలో అక్కడేవున్న ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి ఎంపీడీఓ చంద్రమౌళిను సున్నితంగా మందలించగా గొడవ పెద్దది కాకుండా కార్యకర్తలు, అనుచరులను నిలువరించారు.

## ఆత్మీయ ట్రస్టు ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు ఉచిత పరీక్ష కిట్స్ పంపిణీ


కిట్స్ పంపిణీ చేస్తున్న దృశ్యం

**రామగిరి, మార్చి 27 ప్రభాతవార్త :** ఆత్మీయ ట్రస్టు చైర్మన్, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు శెట్టిపి జయచంద్రారెడ్డి, వైస్ చైర్మన్ సూర్యప్రకాష్, డైరెక్టర్ ్స పరమేశ్వరరెడ్డి, రాజశేఖర్ ఆర్థిక సహకారంతో సోమవారం స్థానిక జడ్పిహెచ్ఎస్ రామగిరిలో, హెచ్ఎం ప్రమీళ, సోషల్ అసిస్టెంట్ రమణారెడ్డి, యుటిఎఫ్ నాయకులు పెద్దకోట్ల సురేష్, పాఠశాల సిబ్బంది చేతుల మీదుగా విద్యార్థులకు 10వ తరగతి పరీక్షల కిట్స్ అందజేశారు. ఈ సందర్బంగా వక్తలు మాట్లాడుతూ.. 2023 ఏప్రిల్ 3వతేదినుంచి ప్రారంభమయ్యే 10వతరగతి పరీక్షలలో విద్యార్థినీ, విద్యార్థులు భయాందోళనను వీడి, ధైర్యంగా పరీక్షలకు సన్నద్దమై పరీక్షలలో మంచి ఉత్తీర్ణత సాధించాలని వక్తలు తెలియజేశారు. భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవడానికి 10వ తరగతి పునాదిగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయబృందం విద్యార్థినీవిద్యార్థులు పాల్గొన్నారు.

## ఈనెల 29న మండల సర్వసభ్య సమావేశం

**బత్తలపల్లి, మార్చి 27 ప్రభాతవార్త :** ఈ నెల 29న మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపిడిఓ సాయి మనోహర్ తెలిపారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఎంపిపి గజ్జల వెంగళరెడ్డి అధ్యక్షతన ఈ సమావేశం జరుగుతుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని మండలంలోని అధికారులందరూ తమశాఖల ప్రగతితో సమావేశానికి హాజరు కావాలన్నారు.

## ఇంజనీరింగ్ పాసైన వారికి శిక్షణ

**బత్తలపల్లి, మార్చి 27 ప్రభాతవార్త :** మండలంలో ఇంజనీరింగ్ పాసైన ఈఈఈ, ఈసిఈ విద్యార్దులకు రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, సీడప్ సంయక్తంగా రామగిరిలోని ప్రభుత్వ యువజన సెంటర్ ద్వారా ఉత్తీర్ణత సాధించి ఇంకా ఉద్యోగం రాని వారికి ఆరు నెలలు రెసిడెన్సియల్ శిక్షణ ఇస్తున్నట్లు ఐకేపి ఏపిఎం తెలిపారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఇంజనీరింగ్ యువతకు శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించే విధంగా నూతన కోర్సులు ప్రారంభించారన్నారు. కోర్సులు పూర్తయిన వారికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారన్నారు. ఆసక్తి కలిగిన విద్యార్దులు తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. ఇతర వివరాల కోసం 9182316114 నెంబరులో సంప్రదించాలన్నారు.

## ఆ గ్రామానికి కరెంట్

వార్త ప్రభావం

**అగళి, మార్చి 27 ప్రభాతవార్త :** మూడురోజులుగా ఆ గ్రామం అంధకారం అనే శీర్షికన వార్త దినపత్రికలో వెలువడిన కథనానికి ట్రాన్స్‌కో ఏఈ శ్రీనివాసరావు, జెఎల్ఎం మహేష్, సిబ్బంది అక్కడ 9 విద్యుత్ పోళ్లకు వైర్లు డ్యామేజై తెగిపోవడం, ఫీజులు పోవడం కారణంగా మూడు రోజులుగా సుగాలి తాండాలో కరెంటు లేక ఇబ్బందులు పడిన విషయాన్ని గుర్తించిన వీరు సత్వరమే 9 పోళ్లకు నూతనంగా వైర్లను అమర్చి ఫీజులను ఏర్పాటు చేసి కరెంటు ఇవ్వడం మూలంగా ఆ గ్రామంలో వెలుగులు నిండాయి. తాగు, సాగునీటికి ఇబ్బందులు లేకుండా ప్రస్తుతం ఉన్నామని గ్రామస్తులు తెలిపారు.

## నేడే ఆసరా కార్యక్రమం

**అగళి, మార్చి 27 ప్రభాతవార్త :** మండలానికి చెందిన డిఆర్‌డిఎ వెలుగు కార్యాలయం వారు సంఘంలో ఉన్న మహిళలకు ఆసరా కార్యక్రమం కింద విడుదలైన డబ్బుల వివరాలను వారి ఖాతాల్లోకి జమా చేయడంపై సమావేశాన్ని నిర్వహించనున్నట్లు ఎంపిడిఓ నరేంద్రకుమార్, ఏఓ శ్రీనివాసరావు, ఏపిఎం తెలిపారు. ఈ సమావేశం మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో మంగళవారం 10:30 గంటలకు నిర్వహిస్తామని ఈ కార్యక్రమానికి మహిళా సంఘ సభ్యులంతా హాజరు కావాలన్నారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే తిప్పేస్వామి హాజరు అవుతారని, మండలంలోని వైఎస్ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు, సర్పంచులు, ఎంపిపి, వైస్ ఎంపిపిలు హాజరు కావాలన్నారు.

## సీఎం జగన్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించిన వాల్మీకి కులస్తులు


పాలాభిషేకం నిర్వహిస్తున్న వాల్మీకి కులస్తులు, వైకాపా నాయకులు

**గుడిబండ, మార్చి 27 ప్రభాతవార్త :** ఇటీవల శాసనభలో వాల్మీకి కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చే విధంగా అసెంబ్లీ సమావేశాల్లో బిల్లు ఆమోదం చేసిన సందర్భంగా సోమవారం గుడిబండ మండల కేంద్రంలో రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి, వాల్మీకి చిత్రపటానికి, సిఎం జగన్ మోహన్‌రెడ్డి చిత్రపటానికి మండల వాల్మీకి నాయకులు, ప్రజా ప్రతినిధులు పాలాభిషేకం నిర్వహిచారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో వైకాపా జెసిఎస్ మండల కన్వీనర్ కొంకల్లు శివకుమార్, మాజీ సర్పంచు ఓబన్న, సోమశేఖర్, చిగతుర్పి హనుమంతరాయప్ప, రంగప్ప, ఈరన్న, రామాంజి, కేశవ్, రంగస్వామి, కరుణాకర్‌నాయక్, చిరు, శ్రీరామప్ప, బొమ్మనింగప్ప తదితర వాల్మీకి కులస్తులు పాల్గొన్నారు.

## గ్రామ సచివాలయాలు గ్రామ స్వరాజ్యానికి ప్రతీకలు

**-రాయంపల్లి నూతన సచివాలయ ప్రారంభోత్సవంలో మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి**


రాయంపల్లిలో రిబ్బన్ కత్తిరించి నూతన సచివాలయాన్ని ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

**ఉరవకొండ, మార్చి 27 ప్రభాతవార్త :** గ్రామ సచివాలయాలు జాతిపిత మహాత్మా గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యానికి ప్రతీకలని మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. మండల పరిధిలోని రాయంపల్లి గ్రామంలో 40 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయాన్ని గ్రామ సర్పంచ్ సుజాత, ఎంపీపీ చందా చంద్రమ్మ, జెడ్పీటీసీ ఏ.సి.పార్వతమ్మ ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన రిబ్బన్ కత్తిరించి లాంఛనంగా ప్రారంభించి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వై.విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాలన ప్రజలకు చేరువ చేయాలన్న ఉద్దేశంలో ముఖ్యమంత్రి వై.ఎస్.జగనో మ్హన్‌రెడ్డి సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చి ఉన్న ఊళ్లోనే ప్రజలకు అన్నిరకాల ప్రభుత్వ సేవలను అందుబాటులోకి తెచ్చారన్నారు. గతంలో ఏ చిన్న పనికోసమైనా ప్రజలు మండల కేంద్రాల్లోని కారా ్యలయాల చుట్టూ రోజుల తరబడి ప్రదీక్షిణలు చేసే వారని నేడు ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకం సచివాలయాల ద్వారా పారదర్శకంగా లబ్దిదారులకు చేరుతున్నాయని అన్నారు. రాష్ట్రంలోని సచివాలయ వ్యవస్థ నేడు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తోందని కొనియడారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ యం.నరసింహులు, పంచాయతీ కార్యదర్శి వి.మహేష్, నాయకులు ప్రభాకర్‌రెడ్డి, ఎర్రిస్వామిరెడ్డి, ఆమిద్యాల పీఏసీఎస్ ఛైర్మెన్ బి.తేజోనాథ్, కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ కె.గోవిందు, పెన్నహోబిళం దేవస్థానం మాజీ ఛైర్మెన్ యం.అశోక్‌కుమార్, వ్యాసాపురం ఉలిగప్ప, మల్లికార్జున సన్నప్పయ్య, బ్రహ్మానందరెడ్డి, సురేంద్రరెడ్డి, శశాంక్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, ఎర్రినాథ్‌రెడ్డి, జగన్నాథ్‌రెడ్డి, లోకేష్‌గౌడ్, నారాయణ, భీమప్ప, మంజప్ప, నాగరాజు, వన్నూరుస్వామి, హనుమంతు, పార్థన్న, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆపద మిత్ర ఉత్తమ వాలంటీర్‌గా ఎంపిక


అవార్డు అందిస్తున్న దృశ్యం


**అమరాపురం, మార్చి 25 ప్రభాతవార్త :** మండలంలోని వి. ఆగ్రహారం గ్రామంలో వాలంటీర్‌గా విధులు నిర్వహిస్తున్న సోమశేఖర్‌కు అపద మిత్ర ఉత్తమ వాలంటర్ అవార్డు అనంతపురం జెడ్పి చైర్మన్ బోయగిరిజమ్మ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జెడ్పిటి సీవో భాస్కర్‌రెడ్డి, డిపిఓ ప్రభాకర్‌రావు తదితర అధికారులు పాల్గొన్నారు. సత్యసాయి జిల్లా వ్యాప్తంగా 108 మంది వాలంటీర్లను అపదమిత్ర వాలంటీర్లగా ఎంపిక చేసి అనంతపురంలోని టిటిడిసి నందు 12 రోజులుగా జిల్లా కేంద్రంలోని రాష్ట్ర విపత్తు నిర్వహణ ఆధ్వర్యంలో శిక్షణ ఇవ్వడం జరిగిందని గ్రామ కార్యదర్శి ఈరన్న తెలిపారు. ఈ శిక్షణలో అగ్ని మాఫక సిబ్బంది పోలీసులు అధికారులు ఇండియన్ రెడ్ క్రాస్‌సొసైటి సభ్యులు, డిఆర్‌డిఏ అధికారులు, రెవిన్యూ, అటవిశాఖ ఆరోగ్య పశువైద్యశాఖ అనుభజ్ఞులైన వారిచే శిక్షణ ఇచ్చి జరుగ బోవు నష్టాన్ని తగ్గించే సంకల్పంతో భాగంగా ఈ వాలంటీర్లకు శిక్షణ ఇవ్వడం జరిగింది. అమరాపురం గ్రామ పంచాయతీ నందు బంగారు పాళ్యం వాలంటీర్ మంజునాథ్, వలస గ్రామం నందు వాలంటీర్ రంగనాథ్‌కు శిక్షణ ఇవ్వడం జరిగింది. శిక్షణ సమయంలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వి. ఆగ్రహారం వాలంటీర్ సోమశేఖర్‌ను ఉత్తమ అపద మిత్ర వాలంటీర్‌గా గుర్తించి గ్రామ కార్యదర్శి ఈరన్న తెలిపారు.

## నారాలోకేష్ బహిరంగ సభకు తరలివెళ్లిన టిడిపి నాయకులు కార్యకర్తలు


నారాలోకేష్ బహిరంగ సభకు తరలివెళ్లిన దృశ్యం

**అమరావురం, మార్చి 25 ప్రభాతవార్త :** యువగళం పాదయాత్రలో భాగంగా నారాలోకేష్ ఆధ్వర్యంలో గోరంట్లలో జరిగిన బహిరంగ సభకు టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో అమరాపురం మండలం నుంచి మాజీ జెడ్పిటిసి నరసింహమూర్తి, మండల కనీ ్వనర్ గణేష్, మాజీకన్వీనర్ శివరుద్రప్పల సమక్షంలో భారీగా అమరాపురం మండలానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు గోరంట్లకు తరలి వెళ్లారు. ఈసందర్బంగా వారు ప్రత్యేక బస్సులు, వివిధ వాహనాల్లో తరలి వెళ్లి యువగళం పాదయాత్ర కు తరలివెళ్లిన సందర్బంగా మాజీ జెడ్పిటిసి నరసింహమూర్తి, గణేష్‌లు మాట్లాడారు. నారాలోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకు ప్రజల నుంచి విశేష స్పందన ఉందని భవిష్యత్తులో మంచి అనుభజ్ఞనుడైన నారాలోష్ ఎదగం ఖాయమని.. అదే విధంగా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు అధికారం చేపట్టడంలో ఏలాంటి సందేహం లేదని వారు తెలిపారు. ఈ కార్యక్రమం నందు మైనార్టీ సెల్ నాయకుడు దాదాపీర్ పాల్గొన్నారు.

## చిరుధాన్యాల గురించి అవగాహన కార్యక్రమం


బహుమతులు అందజేస్తున్న దృశ్యం


**గుడిబండ, మార్చి 27 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు చిరుధాన్యాలు, ఉపయోగాల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి తిమ్మప్ప మాట్లాడుతూ.. చిరుధాన్యాలపై విద్యార్థులకు పోటీ పరీక్షలు నిర్వహించామని అలాగే గుడిబండ ఎఫ్‌పిఓ తరుపున విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి తిమ్మప్ప, ఎపిఎం ముత్యాలప్ప, ప్రధానోపాధ్యాయులు రవిచంద్రకుమార్, ఐసిడిఎస్ ప్రాజెక్టు సూపర్‌వైజర్ కమలమ్మ, బయాలజీ స్కూల్ అసిస్టెంట్ రూపారాణి, ఎఫ్‌పిఓ సిసి దేవరాజు, ఎపి మాస్ ఏఈ అనిల్‌కుమార్, ఫిజికర్ డైరెక్టర్ అజహర్, రైతు మిత్రలు, ప్రవీణ, మగ్బుల్ భీ, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పావగడలో వైభవంగా హెల్ప్ సొసైటీ ఆధ్వరంలో సినీ నటుడు రామ్ చరణ్ జన్మదిన వేడుకలు


కేక్ కట్ చేస్తున్న హెల్ప్ సొసైటీ సభ్యులు

**పావగడ, మార్చి 27 ప్రభాతవార్త :** తెలుగు చిత్ర పరిశ్రమలోని మెగా స్టార్ చిరంజీవి తనయుడు రామ్ చరణ్ జన్మదిన వేడుకలను పావగడలో సోమవారం హెల్ప్ సొసైటీ ఆధ్వర్యంలో మెహన్‌బాబా సెంటర్‌లో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్బంగా కేక్ కట్ చేసి అనంతరం ఎండలో చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటున్న వారికి గొడుగులను పంపిణీ చేసి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. నూరు మంది మహిళలకు కలిశాలను పంపిణీ చేశారు. ఈ సందర్బంగా సొగడు వెంకటేష్, హెల్ప్ సొసైటీ అధ క్షులు మానం శశికిరణ్, కుమార్, ఆటో డ్రైవర్ల యూనియన్ అధ్యక్షులు నాగరాజు, వెంకీ, చంద్ర, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## పశువైద్యులను నియమించండి


తహశీల్దారుకు వినతిపత్రం ఇస్తున్న సిపిఐ నాయకులు

**కనగానపల్లి, మార్చి 27 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని తహశీల్దారు కార్యాలయంలో స్పందనలో సోమవారం తహశీల్దారు పి.వి.రమణకు సిపిఐ మండల కార్యదర్శి బాలరాజు ఆధ్వర్యంలోవినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడతూ.. మండలంలో ఐదు పశువైద్యశాలలు ఉన్నాయని కేవలం ఒక పశువైద్యశాలకు మాత్రమే డాక్టర్ ఉన్నారని మిగతా పశువైద్యశాల డాక్టర్ లేకపోవడంతో మండలంలో ఎక్కువగా రైతులు పాడి ఆవులతో జీవనోపాధి పొందుతున్నారని గ్రామాల్లో పశువుల డాక్టర్లు లేకపోవడంతో పశువులు రోగాలు సోకి సరైన వైద్యసేవలు అందక చనిపోతున్నాయని వెంటనే నాలుగు పశువైద్య శాలలో డాక్టర్లను ప్రభుత్వం వెంటనే నియమించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు నాగరాజు, గోవిందు, రైతులు పాల్గొన్నారు.

## యువగళం పాదయాత్రకు తరలివెళ్లిన టిడిపి శ్రేణులు


పాదయాత్రకు తరలివెళ్తున్న టిడిపి శ్రేణులు

**రొద్దం, మార్చి 27 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్‌బాబు చేపట్టిన యువగళం పాదయాత్రలో భాగంగా గోరంట్ల మండల కేంద్రంలోని ఏర్పాటు చేసిన బహిరంగ సభకు రొద్దం మండలం 63 గ్రామాల నుంచి 100 వాహనాల్లో టిడిపి నాయకులు, కార్యకర్తలు నందమూరి అభిమానులు తరలివెళ్లారు. ఈ సందర్బంగా శ్రీ సత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షులు బి.కె పార్థసారథి కార్యకర్తలకు, నాయకులకు భోజనం, మజ్జిగ అన్ని ఏర్పాటు చేసి నారాలోకేష్ బహిరంగ సభను విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో జివిపి నాయకుడు రొద్దం నరసింహులు, ఈ చిన్నప్పయ్య, నరహరి, వెంకటేసులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ


మాట్లాడుతున్న వైద్యాధికారి సీహెచ్ మంజువాణి

**రొద్దం, మార్చి 27 ప్రభాతవార్త :** పెనుకొండ వైద్యాధికారి సీహెచ్ మంజువాణి సోమవారం ఆకస్మీకంగా తనిఖీ నిర్వహించి రికార్డులను, సిబ్బంది పనితీరును అడిగి తెలుసుకున్నారు. మండలం పరిధిలోని బొక్సంపల్లి గ్రామం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి జగదీష్ ప్రజలకు ఆరోగ్య సూచనలు, సలహాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి సీహెచ్ మంజువాణి మాట్లాడారు. వైద్య సిబ్బంది రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. అదే విధంగా ఎండకాలంలో వడదెబ్బ సోకుండా ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులోఉంచి సోకిన వారికి వెంటనే అందజేయాలన్నారు. అలాగే రోగలకు బి.పి. షుగర్‌పరీక్షలు మందులు అందజేసి మెరుగైన వైద్యసేవలు అందించాలని వైద్యసిబ్బంది సూచించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్ఎన్ లక్ష్మీ నరసమ్మ, హెల్త్ సూపర్‌వైజర్ అలివేలమ్మ, గిరినాథ్‌రావు, డిప్యూటిడిఎంహెచ్ఓ కార్యాలయపు సిబ్బంది డేటా ఎంట్రి ఆపరేటర్ హేమలత, ఏఎన్ఎం రమాదేవి, మగ ఆరోగ్య సహాయకులు రవికుమార్ ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## ఆత్మవిశ్వాసంతో చదివితే మంచి ఫలితాలు సాధ్యం


విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతున్న సబ్‌రిజిస్ట్రార్ షామీర్‌బాష

**గుంతకల్లు టౌన్, మార్చి 27 ప్రభాతవార్త :** విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో చదివితే మంచి ఫలితాలు సాధ్యమవుతాయని గుంతకల్లు సబ్‌రిజిస్ట్రార్ షామీర్ బాష అన్నారు. సోమవారం స్థానిక ఎస్‌జెపి ఉన్నత పాఠశాలలో జనవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు ఆందోళనకు గురికారాదన్నారు. ఏకాగ్రతతో చదివి మంచి ఫలితాలు సాధించి పాఠశాలతో పాటు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకరావాలని ఆయన సూచించారు. విద్యార్థులకు 10వ తరగతి తొలిమెట్టులాంటిదని టివిలు, సెల్‌ఫోన్లకు బానిసలు కాకుండా చదువుపై దృష్టి సారించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞానవేదిక రాష్ట్ర కార్యదర్శి హరిప్రసాద్‌యాదవ్, సీనియర్ సభ్యులు చంద్రశేఖర్, మహేష్, ప్రధానోపాధ్యాయురాలు సావిత్రమ్మ, ఉపాధ్యాయులు రంగస్వామి, సాహేర్‌బేగం, పాల్గొన్నారు.

## అనాధమృతదేహానికి అంతిమసంస్కారాలు


అంతిమసంస్కారాలకు తీసుకెళుతున్న సేవాసమితి సభ్యులు

**గుంతకల్లు టౌన్, మార్చి 27 ప్రభాతవార్త :** ఆ నలుగురు సేవాసమితి ఆధ్వర్యంలో అనాధ మృతదేహానికి అంతిమసంస్కారాలు నిర్వహించి మానవత్వం చాటుకున్నారు. రైల్వేస్టేషన్‌లో దాదాపు 30 సంవత్సరాల వయసున్న గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందడంతో స్థానికులు వన్‌టౌన్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు సమితి సభ్యుల దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన వారు సోమవారం అంతిమసంస్కారాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు మంజుల వెంకటేష్, ఉపాధ్యక్షులు శ్రీధర్‌రెడ్డి, రవీంద్ర, హెడ్‌కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, సభ్యులు లింగేశ్వర్, పురుషోత్తం, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మించాలని కాలనీవాసుల వినతి


కమీషనర్‌కు వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

**గుత్తి, మార్చి 27 ప్రభాతవార్త :** గుత్తి మున్సిపల్ పరిధిలోని ఆర్ఎస్ డివిజన్ బండి మోటు వీధిలో ప్రజల సౌకర్యం దృష్ట్యా సిమెంట్ రోడ్డు నిర్మాణాలు చేపట్టాలని ఆ కాలనీవాసులు డిమాండ్ చేశారు. టెలికం కార్యాలయం నుండి రౌఫ్ మకాన్ వరకు రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయన్నారు. అయితే ఇరువైపులా వున్న ఆక్రమణలు తొలగించకపోవడంతో రోడ్డు నిర్మాణం జరగలేదని వాపోయారు. తక్షణం అధికారులు స్పందించి ఆక్రమణలు తొలిగించి ఇరువైపులా డ్రైన్లతో పాటు రోడ్డు నిర్మాణం చేపట్టాలని కమీషనర్ శరత్‌చంద్రకు వినతిపత్రం అందచేశారు.

## ఇరువర్గాల ఘర్షణ - నలుగురికి గాయాలు

**గుత్తి, మార్చి 27 ప్రభాతవార్త :** గుత్తి మండలం తొండపాడు గ్రామంలో సోమవారం ఇరువర్గాలు ఘర్షణకు పాల్పడడంతో నలుగురు గాయపడ్డారు. వ్యక్తిగత మనస్పర్థల కారణంగా ఇరువర్గాలు తలపడ్డాయి. ఈ సంఘటనలో సుధాకర్, నాగరాజు, సంజప్ప, ఈశ్వరయ్యలు గాయపడ్డారు. గాయపడ్డ వారిని ఆసుపత్రికి తరలించి పోలీసులు కేసునమోదుచేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## సుంకులమ్మ దేవాలయం నిర్మాణానికి రూ.50 వేలు విరాళం


విరాళం అందచేస్తున్న ఎమ్మెల్యే వైవిఆర్

**గుంతకల్లు టౌన్, మార్చి 27 ప్రభాతవార్త :** మండలంలోని పులగుట్టపల్లి చిన్నతాండా గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న సుంకులమ్మదేవి ఆలయం నిర్మాణానికి ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి సోమవారం 50 వేల రూపాయల విరాళం అందచేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్య క్రమంలో సచివాలయం కన్వీనర్ గోవిందునాయక్, గుంతకల్లు నియోజకవర్గం సోషల్ మీడియా కన్వీనర్ జయరామిరెడ్డి, పాల్గొన్నారు.

## సత్యసాయి పైపులైన్ పునరుద్దరణ


నిర్మాణం పనులను పర్యవేక్షిస్తున్న దృశ్యం

**గుత్తి, మార్చి 27 ప్రభాతవార్త :** గుత్తి మున్సిపాలిటీకి ప్రధాన తాగునీటి వనరు అయిన సత్యసాయి పైపులైన్ ధ్వంసమైంది. దీంతో సోమవారం మున్సిపల్ సిబ్బంది యుద్ధప్రాతిపదికన పునరుద్దరణ చర్యలు చేపట్టారు. నిర్మాణం పనులను పరిశీలించిన చైర్‌పర్సన్ వన్నూర్‌బీ మరమ్మతు పనులు వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రజలకు నీటి కొరత రాకుండా చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో షఫి, తదితరులు పాల్గొన్నారు.

## రేపు డైలీమార్కెట్ సుంకం వేలం

**గుత్తి, మార్చి 27 ప్రభాతవార్త :** గుత్తి మున్సిపల్ పరిధిలో వచ్చే ఆర్థిక సంవత్సరానికి గాను సంతమార్కెట్, జంతువధశాల రుసుము వసూలుకు బుధవారం బహిరంగవేలం నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమీషనర్ శరత్‌చంద్ర తెలిపారు. ఆసక్తిగల వారు 10 లక్షల సాల్‌వెన్సీతో పాటు 4 లక్షల డిడిని సమర్పించాల్సి వుంటుందన్నారు. ఏప్రిల్ 1 నుండి వచ్చే ఏడాది మార్చి 31వరకు వేలం దక్కించుకున్న వారు రుసుము వసూలు చేసుకోవచ్చని ఆయన వివరించారు.

## రాహుల్ గాంధీపై అనర్హతవేటు, అరెస్టు అప్రజాస్వామికం

**-సంకల్ప సత్యాగ్రహ నిరసనలో కాంగ్రెస్ నాయకులు ధ్వజం**


రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహంవద్ద నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు

**ఉరవకొండ, మార్చి 27 ప్రభాతవార్త :** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ లోక్‌సభ సభ్యత్వంపై అర్హతవేటు వేయడం, అక్రమంగా అరెస్టు చేయడం అప్రజాస్వామికమని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండించింది. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు, జిల్లా అధ్యక్షుడు బండ్లపల్లి ప్రతాప్‌రెడ్డి పిలుపు మేరకు సోమవారం నియోజకవర్గ కేంద్రమైన ఉరవకొండ పట్టణంలోని క్లాక్‌టవర్ కూడలిలోగల రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహంవద్ద ఆ పార్టీ శ్రేణులు సంకల్ప సత్యాగ్రహ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ బీసీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేగటి చెన్నప్ప, పీసీసీ డెలిగేట్ వడ్ల ఆంజినేయులు, డీసీసీ కార్యదర్శులు సోనియా శీనా, హెచ్.అబ్బాస్, మండల అధ్యక్షులు ఇంద్రావతి ఓబులేసు తదితరులు మాట్లాడుతూ పార్లమెంట్‌లో బీజేపీ ప్రభుత్వాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తుండటంతో అదానీ అంశాన్ని పక్కదోవ పట్టించడానికిగాను మోదీ ప్రభుత్వం రాహుల్‌గాంధీపై అనర్హతవేటు వేసి అరెస్టు చేయడం అనైతికమన్నారు. ప్రతిపక్షాలు అడిగే ప్రశ్నలకు సమాధానాలు చెప్పలేక ముఖ ం చాటేసిన మోదీ ప్రభుత్వం ప్రశ్నించే గొంతులను నొక్కాలని చూస్తోందని ఈ ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయన్నారు. రాహుల్‌పై అనర్హతవేటు, అరెస్టును దేశంలోని అన్ని ప్రతిపక్ష పార్టీలు ఖండిస్తున్నాయని వచ్చే ఎన్నికల్లో ప్రజలు మోదీ ప్రభుత్వానికి తగిన బుద్ది చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ కిసాన్‌సెల్ నియోజకవర్గ అధ్యక్షులు బి.అమర్‌నాథ్, విడపనకల్లు మండల కన్వీనర్ చెల్లు రాముడు, యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి పోసా రాము, బెలుగుప్ప మండల కన్వీనర్ రమేష్, పట్టణ అధ్యక్షులు టి.సుధాకర్, ప్రధాన కార్యదర్శి హెచ్.హెచ్.ఖాన్, టీఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సూఫీ కరీం, నాయకులు పి.ఎస్.కుమారస్వామి, గోపాల్‌రెడ్డి, డి.రవి పాల్గొన్నారు.

## పోషక పక్వాడ.. విద్యార్థులు ఎదుగుదలకు దోహదం


పోషణ పక్వాడ కార్యక్రమం జరుగుతున్న దృశ్యం

**అగళి, మార్చి 27 ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఇరిగేపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పక్వాడ కార్యక్రమంపై సమావేశం జరిగింది. విద్యార్థుల రక్తహీనత, బలహీనంగా ఉండటం, వీటి నివారణకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఈ పోషణ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని సూపర్‌వైజర్ లీలావతి తెలిపారు. మంచి పౌష్టికాహారం, పోషణతో కూడుకున్న ఆహారాన్ని విద్యార్థులు తీసుకోవాలని, మంచి ఆకుకూరలు, కూరగాయలు ఉన్న ఆహారం తీసుకుంటే విద్యార్థులు ఎదుగుదల భాగా ఉంటుందని ఈ దిశగా ప్రభుత్వం సహకరిస్తుందని అవి చిన్నారులకు దరి చేరాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు లలితమ్మ, అంగన్‌వాడీ టీచర్లు హాజరయ్యారు.

## ప్రతిభ ఉపకార వేతనానికి ఎంపిక


ఎంపికైన విద్యార్థి

**అగళి, మార్చి 27 ప్రభాతవార్త :** 2022-23 సంవత్సరానికిగాను జాతీయ ప్రతిభ ఉపకార వేతనానికి నిర్వహించిన పరీక్షలో అగళి ఉన్నత పాఠశాలకు సంబంధించిన దీపక్ నాయక్ ఎన్ఎంఎంఎస్ పథకానికి మంచి మార్కులు సాధించి ఉపకార వేతనానికి ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు గురు సిద్దమూర్తి, పిడి సంజీవరాయుడు తెలిపారు. 9వ తరగతి నుంచి 12వ తరగతి వరకు ఆ విద్యార్థికి ప్రతియేటా 12వేల రూపాయల ఉపకార వేతనం అందుతోందని, దీంట్లో ప్రతిభ కనబర్చినందుకు ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

## నాడు - నేడు అక్రమాలపై చర్యలు తీసుకోండి

**-స్పందన కార్యక్రమంలో ఫిర్యాదు చేసిన చోళసముద్రం గ్రామస్తులు**

**లేపాక్షి, మార్చి 27 ప్రభాతవార్త :** మండలంలోని చోళసముద్రం జిల్లా పరిషత్ హైస్కూల్ నందు నాడు - నేడు పనుల అక్రమాలపై చర్యలు తీసుకోవాలని సోమవారం స్పందన కార్యక్రమంలో సత్యసాయి జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్‌కు విద్యార్థుల తల్లిదండ్రులు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాడు - నేడు రెండవ విడత దశలో 36 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని అందులో భాగంగానే దాదాపు ఆరు నెలల క్రితం 8 లక్షల 60 వేల రూపాయల పనుల నిమిత్తం డ్రా చేయడం జరిగింది. కానీ ఇంత వరకు ఎటువంటి వర్కులు చేయలేదన్నారు. వీటిపై విచారణ జరిపి అవినీతికి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని విద్యార్థుల భవిష్యత్తు కోసం తీసుకొచ్చిన సంక్షేమ పథకాలు పూర్తి చేయాలని వారు కోరారు.

